


మంగళవారం 2 జూన్ 2026 పేజీలు : 10

# కబ్జా కోరల్లో నాలా..
# మురుగు నీటిలో స్థానికులు



పట్టణ మున్సిపాల్టీ పరిధిలోని 27వ వార్డులో నాలా నిర్వహణ పట్ల మున్సిపల్, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక కౌన్సిలర్ స్రవంతి నామరవి కిరణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శాంతినగర్, బాగారెడ్డిపల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు 27వ వార్డులోని పెద్ద నాలా గుండా ప్రవహిస్తుంది.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి



పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 12 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ , 10 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ మహిళా సమైక్య భవనం ప్రారంభోత్సవం రేగోడు మండలం గాజవాడ గ్రామంలో విస్తృతంగా పర్యటించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ రేగోడు మండలం గజవాడగ్రామంలో ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇండ్ల లిలబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన మంత్రి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహ ప్రవేశాల మహోత్సవం మెదక్ జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో జరిగింది.

# నర్సింగ్ విద్యకు కొత్త ఊపు





రాష్ట్రంలో నర్సింగ్ విద్యను మరింత బలోపేతం చేసి ఆరోగ్య రంగానికి నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అందోల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా జోగిపేటలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజీ, విద్యార్థినుల హాస్టల్ భవనాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, కాలేజీ మరియు హాస్టల్ భవనాలను త్వరలోనే ప్రారంభించేలా మిగిలిన సివిల్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

# విధివిధానాలు ఖరారు కాకముందే ఈహెచ్ఎస్ చందా కోతలు అన్యాయం: టీఎస్ యూటీఎఫ్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 1:** ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) అమలుకు సంబంధించిన విధివిధానాలు పూర్తిగా ఖరారు కాకముందే ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5 శాతం చందా కోత విధించడం తీవ్ర అన్యాయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) నారాయణఖేడ్ మండల శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం ఖేడ్ మండల అధ్యక్షులు ఏసుదాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఈహెచ్ఎస్ పథకానికి సంబంధించి ఆస్పత్రులతో ఒప్పందాలు కుదరలేదని, ప్యాకేజీ రేట్లు నిర్ణయించలేదని, డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేయలేదని, ఈహెచ్ఎస్ చందా 1.5 శాతం మినహాయింపుపై ప్రభుత్వం ఇప్పటివరకు అధికారిక ఉత్తర్వులు (జీవో) కూడా జారీ చేయలేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఉద్యోగుల వేతనాల్లో కోత విధించడం సరైన చర్య కాదని వారు విమర్శించారు. విధివిధానాలపై ప్రశ్నిస్తే ఆరోగ్య శాఖ వెల్లడిస్తుందని చెప్పిన అధికారులు, అవి ఖరారు కాకుండానే కోతలు ఎలా విధిస్తున్నారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ కూడా ఇంకా పూర్తికాలేదని, ఐఎఫ్ఎంఐఎస్ వెబ్‌సైట్‌లో చివరి నిమిషం వరకు మార్పులు జరుగు తూనే ఉన్నాయని తెలిపారు. పాత నిబం ధనల ప్రకారం భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే ఒక్కరు మాత్రమే చందా చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతం ఇద్దరి వేతనాల నుంచీ కోత




విధించారని ఆరోపించారు. ఆధారిత కుటుంబ సభ్యుల విషయంలోనూ స్పష్టత లేదన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనని, అయినప్పటికీ కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవల వ్యయం దృష్ట్యా ఉద్యోగుల భాగస్వామ్యానికి సంఘాలు అంగీకరించాయని పేర్కొన్నారు. అయితే వేతనంలో 1.5 శాతం కోతపై ఉద్యోగులు, పెన్షనర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని ఈహెచ్ఎస్ చందా పేరిట జరుగుతున్న వేతన కోతలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ ను కలిసిన అనంత్ రెడ్డి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి. సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల రామారావు ను కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి హైదరాబాద్ లోని కెటీఆర్ నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అనంత్ రెడ్డి తో కెటీఆర్ పలు అంశాల పై చర్చించారని సమాచారం.సంగారెడ్డి ప్రస్తుత రాజకీయ పరిణామాలను.రైతు సమస్యలను. నియోజకవర్గ అభివృద్ధి పలు వివరాలను అనంత్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు.అనంత్ రెడ్డి చేసే సమాజిక సేవను కొనియాడుతూ అభినందించారు. గుంతపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపినట్లు అనంత్ రెడ్డి అన్నారు.పార్టీ కార్యకలాపాలలో ఇంకా చురుగ్గా పాల్గొనాలని జరగబోయే ఎన్నికల్లో కష్టపడి పని చేసి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చుకుందామని కష్టపడ్డవారికి భవిష్యత్ లో మంచి



అవకాశాలను పార్టీ ఇస్తుందని అన్నారు.అనంత్ రెడ్డి కి బీఆర్ఎస్ పార్టీ నుండి భవిష్యత్ లో మంచి అవకాశాలు వస్తాయని ఆశీర్వదించినట్లు అనంత్ రెడ్డి తెలిపారు.

## మీడియా మిత్రుడు అనంత్ జన్మదిన వేడుకలు

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర

**కొండాపూర్ ప్రజా జ్యోతి** ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తోందని కొండాపూర్ తహసీల్దార్ అశోక్ అన్నారు. స్థానికంగా నిర్వహించిన మీడియా మిత్రుడు అనంత్ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ, మీడియా సమాజానికి నాలుగో స్థంభంగా (ఫోర్త్ ఎస్టేట్) సేవలందిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యతను మీడియా సమర్థవంతంగా నిర్వహిస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగా మీడియా మిత్రుడు అనంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,



నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే వార్తలను ప్రజల పక్షాన నిలబడి నిరంతరం అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎర్రోళ్ల రవి, పలువురు మీడియా మిత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అనంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వార్డ్ సభ్యులను దుసురుగా మాట్లాడిన సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు

ఫోటో ఉంది



**హత్నూర 1జూన్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలో జరిగిన సాధారణ సమావేశంలో వార్డు సభ్యులు అభివృద్ధి పనులు మరియు ఆదాయం ఖర్చులపై ఆరా తీయగా సర్పంచ్ వావిలాల సంగీత భర్త నర్సింలు వార్డు సభ్యులకు చెప్పకుండా తనకు నచ్చిన పనులు చేస్తుండడంతో సోమవారం నాడు జరిగిన సమావేశంలో ప్రశ్నించిన వార్డు సభ్యులను సర్పంచ్ వావిలాల సంగీత నా ఇష్టం వచ్చినట్టు నేను చేస్తా అడగడానికి మీరెవరు అని దుసురుగా కించ పరిచే విధంగా అవమానం పరిచినందుకు సాధారణ సమావేశం నుండి బయటకు వచ్చి నిరసన తెలియజేసిన దౌల్తాబాద్ గ్రామ వార్డు సభ్యులు పిల్లముల్ల యాదయ్య, మహమ్మద్ గౌస్ పిల్లముల్ల రవి, కొన్యాల శ్రీనివాస్ మరియు అరిగె సిరిష సాయికుమార్ తదితరులు.

## గుండ్ల మాచునూరులో అభివృద్ధి పనులు శంకుస్థాపన

ఫోటో ఉంది



**హత్నూర 1జూన్ (ప్రజాజ్యోతి)**హత్నూర మండల్ గుండ్లమాచునూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పనులను సోమవారం నాడు సర్పంచ్ బి.శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రాధాన్యత పరంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పెద్ద చెరువులో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన పుడికతీత పనులతో చెరువు లోతు కావడంతో పాటు ఆమట్టిని పొలాలలో వేసుకున్నట్లయితే సారవంతం పెరిగే అవకాశం ఉందని అన్నారు.చెరువులో తీసిన మట్టిని రైతులు పొలాల్లో లో వేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గునుకుంట్ల శంకర్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వాడు సభ్యులు బద్రేశ్ శివకుమార్ మల్లమ్మ అంకిత ప్రభాకర్ జలీల్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మార్థి గ్రామం లో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన





**నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి**

**తెలంగాణ రైతులకుఅండగా కాంగ్రెస్ ప్రభుత్వం:**

**కల్హేర్ 1.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హేర్ మండలం మార్డి గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు అండదండగా కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అలాగే ప్రతి పంట పండించిన రైతుకు సరసమైన ధరలను అందించి వారి యొక్క పంటలను కొనుగోలు చేయడం జరుగుతుందని ఎలాంటి నిరాశ నిస్పృలకు గురి కాకూడదు ప్రతి రైతు దగ్గర పండించిన జొన్నలను కచ్చితంగా కొనుగోలు చేస్తామని తెలిపారు ఎవరో ఏదో చెప్తున్నా మాటలు విని మోసపోకూడదు. తెలంగాణ ప్రభుత్వం ఒంటరి మహిళ లకు మరియు వికలాంగులకు సకాలంలో పింఛన్లు అందించడం జరుగుతుందని రైతులకు రైతు భరోసా రైతు భీమా. ఎవరికి ఎంత అవసరం ఉందో సేంద్రియ ఎరువులను వారి ఆవశ్యకతను బట్టి ఎరువులను అందించడంలో ముందుందని వచ్చే వర్షాకాలంలో సబ్సిడీ పంటలను ఎక్కువ పంటలను పండించాలని. నాసి రకమైన పత్తి విత్తనాలు కొనుగోలు చేసుకుని నష్టపోవద్దని ప్రతి ఒక్కరూ వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు తీసుకొని నాణ్యమైన విత్తనాలు తీసుకొని అధిక దిగుబడులు సాధించుకోవాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు కృష్ణవేణి వెంకటేశం. స్థానిక రెవెన్యూ అధికారులు. పోలీసు అధికారులు. ఎస్. ఐ. రవి గౌడ్ స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు. సీనియర్ కాంగ్రెస్ ప్రజా నాయకులు నరసింహ రెడ్డి, జితేందర్ రెడ్డి. రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అందోల్--జోగిపేట పురపాలక సంఘంలో మర్యాదపూర్వక భేటీ





**-నూతన కమిషనర్‌కు స్వాగతం పలికిన చైర్మన్ కృష్ణారెడ్డి**

అందోల్--జోగిపేట పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. తిరుపతి మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై పరస్పరం చర్చించినట్లు తెలిసింది. నూతన కమిషనర్‌కు చైర్మన్ కృష్ణారెడ్డి శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కమిషనర్ సి.హెచ్. తిరుపతి మాట్లాడుతూ.. పురపాలక సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు పారదర్శకమైన మరియు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఆత్మీయ వాతావరణంలో కొనసాగిన ఈ భేటీలో పురపాలక సంఘ అభివృద్ధికి పరస్పర సహకార ఆవశ్యకతను గురించి చర్చించారు.

## తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా రమేష్ పదవీ బాధ్యతలు స్వీకరణ

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 01:** తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన గణేష్ రెడ్డి బదిలీపై వెళ్లనున్న సందర్భంగా సోమవారం మున్సిపాలిటీలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి, నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌కు స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్




చైర్‌పర్సన్ సమత కాశి రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని గణేష్ రెడ్డిని సన్మానించి, రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు

## డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసులకు ఆహ్లాదం..

**కొల్లూరులో పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే**



**(రామచంద్రాపురం,జూన్1)** రామచంద్రాపురం మండలం పరిధి లోని కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో స్థానిక ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన పార్కును సోమవారం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి పార్కును ప్రారంభించిన అనంతరం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, పచ్చదనంతో కూడిన ఈ పార్కు స్థానిక కాలనీ ప్రజలకు ఎంతో మానసిక ఉల్లాసాన్ని, ఆహ్లాదాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో నివసించే ప్రజల ఆరోగ్య రక్షణకు, ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ పార్కు ఉదయం వేళల్లో వాకింగ్ చేయడానికి, సాయంత్రం సమయంలో పిల్లలు, వృద్ధులు విశ్రాంతి తీసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. కాలనీ వాసులు పార్కును పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం:**



**ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)** పేద ప్రజలకు ఒక గొప్ప వరం లాంటిదని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. రామచంద్రాపురంలోని తన నివాసంలో ఆయన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.మునిపల్లి మండలం మేలేసంఘం గ్రామానికి చెందిన శంకరయ్య, అలాగే కొండాపూర్ మండలం మంచన్‌పల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ చారిలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఆపద సమయంలో, అత్యవసర వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంలో సీఎం సహాయ నిధి అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 9 వినతులు స్వీకరణ



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 1: నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో ప్రజల నుంచి మొత్తం 9 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, అలాగే ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్), వ్యవసాయ, ఆరోగ్య మరియు వైద్య, విద్య, సివిల్ సప్లైస్, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు పాల్గొని ప్రజల వినతులను పరిశీలించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

## రాయికోడ్‌లో అర్ధరాత్రి కిరాణా దుకాణంలో చోరీ





ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:రాయికోడ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కూత దూరంలో ఓ కిరాణా దుకాణంలో అర్ధరాత్రి చోరీ జరిగిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. దుండగులు దుకాణం వెనుక భాగంలోని రేకును తొలగించి లోపలికి ప్రవేశించి నగదు, సిగరెట్ ప్యాకెట్లను అపహరించినట్లు షాప్ నిర్వాహకుడు తెలిపారు. షాపు నిర్వాహకుడు కథనం ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దుకాణం వెనుక వైపున ఉన్న రేకును తొలగించి లోపలికి ప్రవేశించారు. అనంతరం కౌంటర్‌లో ఉన్న సుమారు రూ.ఏడు వేల నగదుతో పాటు పెద్ద మొత్తంలో సిగరెట్ ప్యాకెట్లు మరియు ఇతర వస్తువులు చోరీ చేసి పరారయ్యారు. సోమవారం ఉదయం దుకాణం తెరవడానికి వచ్చిన యజమాని గమనించి లోపల పరిశీలించగా నగదు, సరుకులు కనిపించకపోవడంతో చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న కూత దూరంలో దుకాణంలోనే చోరీ జరగడం వ్యాపార వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. రాత్రి వేళల్లో మరింత పటిష్టమైన పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని స్థానిక వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునివ్వాలి



ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి డాక్టర్ పిడమర్తి రవి



**జహీరాబాద్, జూన్ 01(ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం జహీరాబాద్ కు విచ్చేసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ ఉద్యమ కారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చి ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలం వెంటనే ఇయ్యాలని ఉద్యమ కారులు ఏ రకంగా ఉద్యమించిన కూడా వారిని గుర్తించాలని ఉద్యమకారుల్లో ఉన్న కొన్ని రకాల సందేహాలను తీర్చినారు. ఉద్యమకారులు కొంతమంది జైలుకు వెళ్లిన వారున్నారు కొంతమంది తరచుగా అరెస్టు లకు గురైన వారు ఉన్నారు. అలాంటి వారిని అందరిని కూడా గుర్తించి నియోజకవర్గాల వారీగా ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలంనీ వెంటనే ఇవ్వాలని ఉద్యమకారుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడినారు. ఈ సమావేశంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్య మించిన ఉద్యమకారులు ఉపాధ్యాయులు రామచందర్ భీమ్ వంశీ రిటైర్డ్ తాసిల్దార్ గడ్డం జనార్ధన్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు పి.రాములు నేత ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి నారాయణరెడ్డి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మోహిన్ టి ఎల్ ఎఫ్ నాయకులు డా.మదిరే సిద్ధన్న న్యాయవాది కారదాసు పవన్ ఉపాధ్యాయులు సంజీవ్ గౌడ్ ఉపాధ్యాయు లు జీవన్ ఉద్యమకారులు మహమ్మద్ ఇమ్రాన్ పేర్ల దశరి అరవింద్, బాలు ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పద్మ రమేష్, మొదలగు ఉద్యమకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కబ్జా కోరల్లో నాలా.. మురుగు నీటిలో స్థానికులు

## అధికారుల నిర్లక్ష్యంపై జహీరాబాద్ కౌన్సిలర్ ప్రవంతి ఆవేదన





**జహీరాబాద్, జూన్ 01( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో నాలా నిర్వహణ పట్ల మున్సిపల్, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక కౌన్సిలర్ ప్రవంతి నామరవి కిరణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శాంతినగర్, బాగారెడ్డిపల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు 27వ వార్డులోని పెద్ద నాలా గుండా ప్రవహిస్తుంది. అయితే, ప్రస్తుతం ఈ నాలా పూర్తిగా చెత్తా చెదారంతో పేరుకుపోయి మురుగు నీరు పారేందుకు వీలు లేకుండా తయారైంది. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు ముందస్తు చర్యలుగా పట్టణంలోని పలు నాళాలను శుభ్రం చేయించే వారు. కానీ ఈ ఏడాది అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కౌన్సిలర్ ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు నాలా పొంగిపొర్లి, మురుగు నీరంతా రోడ్లపైకి చేరింది. దీంతో తీవ్రమైన దుర్వాసన వెదజల్లడమే కాకుండా, దోమల బెడద విపరీతంగా పెరిగింది. పాములు, విష పురుగులు ఇళ్లలోకి వస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు ఎంతో వెడల్పుగా ఉన్న ఈ నాలా, కొందరు వ్యక్తులు కబ్జా చేయడం వల్ల బాగా కుంచించుకుపోయిందని ఆమె తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇప్పటికైనా నిద్ర వీడాలని, తక్షణమే స్పందించి నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేయించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలోని నాలా లో కబ్జాలను అరికట్టి, ముంపు సమస్య నుంచి ప్రజలను వెంటనే కాపాడాలని కౌన్సిలర్ ప్రవంతి అధికారులను కోరారు.

# నర్సింగ్ విద్యకు కొత్త ఊపు





-జోగిపేట నర్సింగ్ కాలేజీ, హాస్టల్ భవనాలను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోలు, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో నర్సింగ్ విద్యను మరింత బలోపేతం చేసి ఆరోగ్య రంగానికి నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. అందోల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా జోగిపేటలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కాలేజీ, విద్యార్థినుల హాస్టల్ భవనాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, కాలేజీ మరియు హాస్టల్ భవనాలను త్వరలోనే ప్రారంభించేలా మిగిలిన సివిల్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

**నర్సింగ్ విద్యలో నాణ్యతే లక్ష్యం**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నర్సింగ్ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆరోగ్య రంగంలో వస్తున్న సాంకేతిక, విద్యా మార్పులకు అనుగుణంగా నర్సింగ్ విద్యను ఆధునికీకరిస్తూ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నర్సింగ్ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నా మని పేర్కొన్నారు. వి ద్యార్థినులతో ముఖా ముఖి భవనాల పరి శీలన అనంతరం మంత్రి నర్సింగ్ కాలే జీ విద్యార్థినులతో ము ఖాముఖిగా మాట్లాడారు. విద్యా వాతావరణం, వసతి సౌకర్యాలు, శిక్షణ అవకాశాలు తదితర అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన మంత్రి, జోగిపేట నర్సింగ్ కాలేజ్ ప్రారంభం అయితే ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన నర్సింగ్ విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శ్రీకారం





నాలుగు వార్డుల్లో మున్సిపల్ అభివృద్ధి పనులు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలోని 2, 4, 12, 14 వార్డులలో మౌలిక వసతుల కల్పనకు ప్రజాప్రతినిధులు శ్రీకారం చుట్టారు. ఈ వార్డులలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను సోమవారం స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, కౌన్సిలర్లు సుధీర్, ధావూద్, ఇల్యాస్ ఖాన్, అంజనేయులు, రవి, బాల్‌రెడ్డి, బిక్షపతి, రాజు, షేక్ హుస్సేన్, మొయిజ్, నాయకులు చింతకుంట శ్రీకాంత్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి.. అనంతలోకాలకు..

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకుని నీటిలో మునిగి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మండల పరిధిలోని గూడెంగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అవంచ పోచయ్య (48) శనివారం రాత్రి చేపల వలతో సమీపంలోని పెద్ద చెరువుకు వెళ్లాడు. వల విసురుతున్న సమయంలో అది కాళ్లకు చుట్టుకోవడంతో నీటిలో మునిగి శవమయ్యాడు. రాత్రంతా ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెతుకుతుండగా, సోమవారం ఉదయం చెరువులో బోర్లా పడి ఉన్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్త మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## ఆడపిల్లకు అండగా కల్యాణ లక్ష్మి

**కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ.**



**అల్లాదుర్గం జూన్ 01 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు అల్లాదుర్గంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి మాట్లాడుతూ పేద , మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఆడపడుచుల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఎంతగానో ఉపయో గపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బలరాం, వివిధ గ్రామాల సర్పంచులు సౌమ్య సురేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్, గోపాల్ రెడ్డి, నాయకులు నర్సింలు, విట్టల్ ,భూమిరెడ్డి, జైపాల్, తదితరులున్నారు.

## వెల్దుర్తి తహసీల్దార్‌గా విజయలక్ష్మి బాధ్యతల స్వీకరణ



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 01:**మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల నూతన తహసీల్దార్‌గా నియమితులైన విజయలక్ష్మి సోమవా రం పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. మండల రెవెన్యూ కార్యాల యం లో జరిగిన కార్యక్రమంలో ఆమె అధికా రికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి అభినం దనలు తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. మండల ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని, రెవెన్యూ శాఖ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని నూతన తహసీల్దార్ విజయలక్ష్మి స్పష్టం చేశారు.

# గడప దాటిన గృహ కలలు





**మన్నాన్‌పల్లిలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు**

**పేదల సొంతింటి కలలకు రూపం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు**

**లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**-అర్హత గల ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసమే ప్రభుత్వ లక్ష్యం**

**అందోల్, (ప్రజా జ్యోతి):** ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేద కుటుంబాల ఆశలు సోమవారం మన్నాన్‌పల్లిలో నిజమయ్యాయి. కొత్త ఇంటి ముంగిట రంగవల్లులు, మామిడాకుల తోరణాలు, కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించి గృహప్రవేశాలు చేయించారు. ఆందోల్ మండలం మన్నాన్‌పల్లిలో నీరుడి జ్యోతి, గొల్ల లావణ్య, వంగ సుజాతలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను మంత్రి ప్రారంభించి, వారి కుటుంబాలతో కలిసి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొత్త ఇంటి గడప దాటిన లబ్ధిదారుల ఆనందం గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి అర్హమైన కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని, కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవాన్ని అందించే జీవనాధారమని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా కలలుగన్న సొంతింటి కల నిజం కావడం జీవితంలో మరచిపోలేని ఆనందమని తెలిపారు. తమ కుటుంబాలకు శాశ్వత భద్రత కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు, స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలే ఎక్కువ.. అభివృద్ధి కనిపించడం లేదు

**కాంగ్రెస్‌ను వీడిన సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి**




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 01 :** మెదక్ జిల్లా తూప్రాన్ ఉమ్మడి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వంతో పాటు సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం మీడియా సమావేశం లో ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమం, ఆరు గ్యారంటీలపై నమ్మకంతో పార్టీ మారామని తెలిపారు. అయితే ప్రస్తుతం రైతుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని అన్నారు. రైతులకు హామీ ఇచ్చిన బోనస్ ఇప్పటికీ అందలేదని, కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత, లారీల కొరత, లోడింగ్-అన్‌లోడింగ్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ధాన్యం తరలింపులో ఆలస్యం కారణంగా రైతులు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని విమర్శించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు పెరిగిపోయాయని, నామినేటెడ్ పోస్టుల కోసం కొనుగోలు-అమ్మకాలు జరుగుతున్నాయే తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని మండిపడ్డారు. గజ్వేల్ పార్టీ ఇంచార్జ్ నర్సారెడ్డి కూడా రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.రైతులకు న్యాయం చేయలేని పరిస్థితుల్లో పదవిలో కొనసాగడం కంటే రాజీనామా చేయడమే మంచిదని భావించానని బాలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నాగులపల్లి మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల నుండి ఈ హెచ్ ఎస్ చందా వసూలు చేయడం మానుకోవాలి

**తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లజాయింట్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్**

**హైద్రాబాద్ :** ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నుండి ఒకటిన్నర శాతం చందా వసూలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల స్టేట్ జాయింట్ స్ట్రగుల్ కమిటీ చైర్మన్ తిరుగతం ప్రభాకర్ కన్వీనర్ సయ్యద్ షౌకత్ అలీ, కో- కన్వీనర్లు ఎస్ దేవేందర్, బత్తుల మురళీధర్ గౌడ్, టి హరి కిషన్ తెలిపారు. సోమవారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ స్ట్రగుల్ కమిటీ సమావేశం రాష్ట్ర సమావేశం కమిటీ చైర్మన్ టి ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్లోని రాష్ట్ర కార్యాలయం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మెజారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు ఎవరు కూడా ఈ హెచ్ ఎస్ చందా ఇవ్వడానికి సుముఖంగా లేరని, ఇది నియమ నిబంధనలకు విరుద్ధమని వారు తెలిపారు. కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాన్ని సార్వజనికం చేయడం అసమంజసమని వారు ఆక్షేపించారు. ఈహెచ్ఎస్ పై పూర్తి స్థాయిలో చర్చ లేకుండా కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల సమ్మతి అని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ వర్గాల మనోభావాలకు విరుద్ధంగా, ఉద్యోగుల వాటాగా ఒకటిన్నర శాతం చందా మినహించడం ప్రభుత్వపరంగా జరిగిన పెద్ద పొరపాటని, దానికి ఉద్యోగ వర్గాల నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతే నిదర్శనమని వారు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 2006 సంవత్సరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీని పునరుద్ధరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని, త్వరలో భావసారూప్యం గల అన్ని సంఘాలతో చర్చించి, విస్తృత సమావేశం ఏర్పాటు చేసి, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక మరియు పెన్షనర్ల మనోభావాలు కనుగుణంగా విస్తృత కార్యవర్గం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. జేఏసీ అంటే ఉద్యోగుల ఆకాంక్షలకు ప్రతిరూపమని, దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జేఏసీలు అంటే కేవలం భజన సంఘాలుగా, పాలాభిషేకాలు చేసే సంస్థలుగా స్వార్థపరులు తయారు చేశారని, ఇది అత్యంత విచారకరమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ, నేతలుగా చెలామణి అవుతున్న వ్యక్తులు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయడంలో ఘోరంగా వైఫల్యం చెందడం వల్లనే, నేడు రాష్ట్రంలో ఉద్యోగ వర్గాలకు ప్రభుత్వానికి ఎప్పుడూ లేనంతగా అగాధం ఏర్పడిందని, దానిని సరైన నాయకత్వం ద్వారా పూర్తిగా తొలగించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి వాస్తవ రూపంలో తెలియజేయడం ద్వారా సమస్యలను అధిగమిస్తామని వారు తెలిపారు. ఈహెచ్ఎస్ పై రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వైఖరి అవలంబించవద్దని, ఇది భవిష్యత్తు తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, ప్రభుత్వం పట్ల ఉద్యోగుల వ్యతిరేకతను తారాస్థాయికి తీసుకుని పోతుందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి మెజారిటీ ఉద్యోగుల మనోభావాలను గౌరవించి ఈ హెచ్ ఎస్ చందా మినహించడాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రక్షన సేన (టీఆర్ఎస్) పార్టీలో చేరిన వాణి రెడ్డి

**హైద్రాబాద్ :** బీసీ సంక్షేమ సంఘం ఓబీసీ మహిళా అధ్యక్షురాలు వాణి రెడ్డి నేడు తెలంగాణ రక్షన సేన (టీఆర్ఎస్) పార్టీలో చేరారు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వాణి రెడ్డికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాణిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాలకు సమన్యాయం జరగడం జరగాలంటే అది కల్వకుంట్ల కవితతోనే సాధ్యమవుతుందన్నారు .టీఆర్ఎస్ పార్టీ పెట్టి పెట్టిన అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన కల్వకుంట్ల కవిత పార్టీ నేడు ప్రజల్లోకి దూసుకెళ్తుందని పేర్కొన్నారు.

## చేతకాని ప్రభుత్వం

**హైదరాబాద్ :** తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కొనుగోళ్లు సాగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు."చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరి ఇప్పుడెందుకు ఈ నిర్లక్ష్యం?" అని రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైనే ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లను ఆలస్యం చేస్తోందని, దిగుబడికి సంబంధించిన సరైన గణాంకాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలు సేకరించిన ధాన్యానికి మాత్రమే కేంద్రం నిధులు రీయింబర్స్ చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని గుర్తుచేశారు.

ధాన్యం తరలింపులో జరుగుతున్న జాప్యంపై బీజేపీ చేసిన ఆందోళనలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. బీజేపీ నిరంతరాయంగా చేసిన నిరసనలు, పోరాటాల వల్లే ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాల్సి వచ్చిందని అన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అంతో ఇంతో కదిలిందని చెప్పారు. రైతుల వద్ద మిగిలి ఉన్న ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు రాంచందర్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీతో పాటు పలువురు కేంద్ర సీనియర్ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు

## నరసరావుపేటలో కృష్ణ 83వ జయంతి వేడుకలు

**సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేద్దాం**

**కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు ఎండి ఫారూఖ్ వెల్లడి**

**నరసరావుపేట :** నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో గల అమ్మనాన్నల ప్రేమాలయం వృద్దులఆశ్రమంలో పల్నాడు జిల్లా ఓ టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండి. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి అక్కడి వృద్దులకు మరియు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.నరసరావుపేట పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ, మా హీరో కృష్ణ స్వర్గస్తులై సుమారు 4 సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఆయన మీద అభిమానం మాత్రం మా మనస్సులో చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అలాగే ఆయన జ్ఞాపకనీ గా నరసరావుపేట పట్టణంలో కూడ ఒక విగ్రహాన్ని వీలయినంత తొందరగానే ఏర్పాటు చేయాలను కుంటున్నట్లు తెలియజేశారు. నరసరావుపేట పట్టణంలో కూడా కృష్ణ సీనియర్ అభిమానులు ఆర్థికంగా స్థిరపడిన వారు చాలామంది ఉన్నారని, కనీసం కొందరు సహకరించిన మనం సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవటం పెద్ద పనేమీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అభిమానులు పత్తికొండ వెంకటరావు, బి.కొండలరావు, పద్మాలయవేణు, లింగంగుంట్ల రాములు, షేక్.నబీబాజీ, ఎన్.గోపికృష్ణ, ఫోటోగ్రాఫర్ చిన్నికృష్ణ , మన్నేపల్లిశ్రీనివాసరావు, ఎన్.జయకృష్ణ, షేక్.మీరావలి, దప్పుచంద్ర శేఖర్, కుక్కల పౌలు, సాగర్ కె.రమేష్ , ప్రిన్స్ బాషా, బాలస్వామి మరియు ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యమందించాలి



నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన, నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, వివిధ వార్డులను వైద్య సేవలు, మందుల లభ్యత, పారిశుధ్యాన్ని పరిశీలించారు. రోగులతో స్వయంగా మాట్లాడి డాక్టర్ల లభ్యతపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి 60 శాతం నిధులు ఖర్చు చేస్తోందని, ఎన్‌హెచ్ఎం కింద పేదలకు నిధులు కేటాయిస్తోందన్నారు. వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మండల పరిధిలోని చిన్నచింతకుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యంపై రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌తో చరవాణిలో మాట్లాడారు. రోజుకు నాలుగు లారీల చొప్పున పంపించి, రాబోయే నాలుగు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట భాజపా జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన చంద్రం కృష్ణ గౌడ్





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్1** కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. సోమవారం మండల కేంద్రంలోని కౌడిపల్లిలో గ్రామానికి చెందిన వంజరి రాణి బిక్షపతి, కోపూరి చంద్రకళ సంగమేశ్వర్, ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా మోసం చేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇచ్చి నిరుపేదల ఇంటికలను సాకారం చేసే దిశగా పని చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు, అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, రాగుల భూమయ్య పటేల్, వార్డ్ మెంబర్ దేవేందర్, లక్ష్మీ శరత్ కుమార్ , పుండరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్ వెంకటేశ్వరరావు రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ హైమద్, కారోబర్ ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట్ తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన నారాయణ...




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** పెద్ద శంకరంపేట మండల నూతన తహసిల్దార్ గా నారాయణ సోమవారం బాధ్యతను చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టరేట్ లో సూపరెంట్ గా విధులు నిర్వహించి. అనంతరం పెద్ద శంకరంపేట తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టినాను అని ఆయన అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలకు తెలియజేశారు.

# సమ సమాజ స్థాపనే టిఆర్ఎస్ లక్ష్యం









**నియోజకవర్గ ఇన్చార్జ్ బట్టి అజయ్ కుమార్**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 01 :** సమ సమాజ నిర్మాణం కోసం ముందు కృషి చేసింది అధినేత్రి కల్వకుంట్ల కవిత అని మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ బట్టి అజయ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జెండా పండుగ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు నరేంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. మెదక్ జిల్లా ఇంచార్జ్ పీ. చంద్రశేఖర్ , మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ బట్టి అజయ్ , జెండా పండుగ నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ గౌడ్ , నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గణేష్ లు పాల్గొని వెల్కమ్ బోర్డు నుండి పోస్టాపీస్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం జెండా ఆవిష్కరించి నినాదాలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కేవల్ నందకిషోర్ , స్టూడెంట్ వింగ్ మెదక్ జిల్లా అధ్యక్షులు జునేద్ , పిల్లికోటల రమేష్ తదితర జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు భేష్





**మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు అమోఘం**

**నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా అడుగులు ఆరోగ్య పరీక్షల నిర్వహించుకున్న కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 01:** కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , సౌజన్యంతో మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము, నిర్వహించారు.మేడ్చల్ మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చిందని ఈరోజు వైద్య శిబిరం ఏర్పాటు చేసి జిల్లా అధికారులతో పాటు ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించుకున్నారని , అలాగే ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. శ్రీరాం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, ఎస్పై సత్యనారాయణ, సభ్యులు శంకర్ దయాళ్ చారి, తోట శ్రీనివాస్, వేణు పాల్గొని పేషంట్లకు సేవలందించారు.

## విజయాన్ని శాసించే సెటిలర్ల ఓటు

హైదరాబాద్

హైదరాబాద్ రాజకీయాలు మళ్లీ ఒక ఆసక్తికర మారాయి. రోడ్లు, డ్రైనేజీలు, ట్రాఫిక్, మూసీ ప్రక్షాళన, చెరువుల ఆక్రమణలు వంటి పట్టణ సమస్యలపై జరగాల్సిన చర్చ నెమ్మదిగా ఐడెంటిటీ పాలిటిక్స్ వైపు మళ్లుతోందా? ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు చూస్తే అలాంటి సంకేతాలే కనిపిస్తున్నాయి.అమీర్‌పేట చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు చుట్టూ సాగిన చర్చ, తెలంగాణ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ – ఏపీ డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన మాటల యుద్ధం, సోషల్ మీడియాలో మళ్లీ తెరపైకి వచ్చిన తెలంగాణ–ఆంధ్ర భావోద్వేగాలు... ఇవన్నీ చూడటానికి విడివిడిగా కనిపించినా, ఉఊఓఅ ఎన్నికల కోనంలో చూస్తే ఒక పెద్ద రాజకీయ వ్యూహంలో భాగమే అని అనిపిస్తోంది. ఎన్నికలు ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినా, రాజకీయ పార్టీలు ఇప్పటికే హైదరాబాద్ ఓటరు మనస్తత్వాన్ని అంచనా వేసే పనిలో పడ్డాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే పోరు ఉఊఓఅ ఎన్నికలే. రాష్ట్ర జనాభాలో కీలక భాగం హైదరాబాద్‌లో నివసిస్తోంది. రాష్ట్ర ఆదాయంలోనూ, రాజకీయ ప్రభావంలోనూ, మీడియా దృష్టిలోనూ హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం హైదరాబాద్‌ను గెలుచుకోవడం అంటే కేవలం కార్పొరేషన్‌ను గెలుచుకోవడం కాదు. అది ఓ పొలిటికల్ నరేటివ్ ను సృష్టించడం. అందుకే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ ఉఊఓఅని ప్రతిష్ఠాత్మక పోరుగా చూస్తున్నాయి.తంలో టీడీపీ బలంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్, తర్వాత బీఆర్ఎస్‌కు కోటగా మారింది. అదే జీహెచ్ఎంసీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వారికి అనుకూలంగా మారింది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే అందుకు నిదర్శనం. మరోవైపు బీజేపీ నగరంలో తన బలాన్ని క్రమంగా పెంచుకోవాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటోందితెలంగాణ ఉద్యమ కాలంలో తరచుగా వినిపించిన “తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వం” వాదనకు ఎదురుగా “తెలుగు జాతిఉమ్మడి వారసత్వం” అనే వాదన మళ్లీ వినిపించింది. ఎన్టీఆర్ కేవలం ఆంధ్రప్రదేశ్ నాయకుడా? లేక మొత్తం తెలుగు జాతికి చెందిన నేతా? అనే చర్చలు కూడా జరిగాయి. తెలంగాణలో ఆంధ్ర పార్టీ నాయకుడి విగ్రహమెందుకని పాశం యాదగిరి లాంటి ఉద్యమకారులు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రచర్చకు దారి తీసింది. వాస్తవానికి ఎన్టీఆర్ ను తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్, బీఆరెస్ ఎవరూ బహిరంగంగా ఓన్చేసుకోలేని పరిస్థితి. రేవంత్ మాత్రం తన ఓపెన్ గా తీసుకున్న నిర్ణయం ఇక్కడి సెటిలర్ ఓటర్లకు నచ్చుతుంది. అదే సమయంలో వ్యతిరేకులనూ ఆకట్టుకునే ప్రయత్నాలు ఇతర పార్టీలు చేయొచ్చు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ మరియు పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన వివాదం కూడా తెలంగాణ–ఆంధ్ర చర్చను మరోసారి తెరమీదకు తెచ్చింది. తెంలగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మందుల సామేలు.. అనిరుధ్ రెడ్డిలు చేసిన వ్యాఖ్యలు, జనసేన అభిమానులు ప్రెస్ క్లబ్ లో చేసిన ప్రకటనలు పరిస్థితిని కాస్త ఉద్రిక్తంగానే మార్చాయి. కొందరు దీనిని తెలంగాణ మేధావి వర్గం వర్సెస్ ఆంధ్ర రాజకీయ ప్రభావం కోణంలో చూడగా, మరికొందరు పత్రికా స్వేచ్ఛ వర్సెస్ ఫ్యాన్ ఫేర్ అనే కోణంలో విశ్లేషించారు. ఈ వివాదం కొన్ని రోజులుగా సోషల్ మీడియా అజెండాను పూర్తిగా ఆక్రమించింది. ముఖ్యంగా యువతలో, రాజకీయంగా చురుకుగా ఉండే వర్గాల్లో ఈ చర్చ బలంగా సాగుతోంది. తెలంగాణ ఆవిర్భావం తొలుత ఊహించినంత వైరం ఏమీ ఏర్పడలేదు పైగా ఏపీ పెట్టుబడిదారులు మాకు ముఖ్యం అనికేసీఆర్ స్వయంగా ప్రకచించారు కూడా . తర్వాత క్రమంగా అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాలు, పెట్టుబడులు వంటి అంశాలు ప్రధాన చర్చగా మారాయి.

# ఎన్టీఆర్ నామం.. రేవంత్ వ్యూహం

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ఎత్తుగడలు ఎప్పుడూ ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా ఉంటాయి. తాజాగా అమీర్‌పేట మైత్రివనం వద్ద ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఉదంతం కేవలం ఒక విగ్రహావిష్కరణగా కాకుండా, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల కోసం ఆయన వేసిన భారీ రాజకీయ స్కెచ్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండి, గతంలో ఎన్టీఆర్ తో ఉన్న ఉన్న కాంగ్రెస్ వైరం చరిత్రను పక్కన పెట్టి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ జపం చేయడం వెనుక బలమైన రాజకీయ కారణం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చిన వారు, స్థానికంగా ఉన్న తెలుగుదేశం సానుభూతిపరులు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణలో టీడీపీ క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండటంతో, ఆ పార్టీ కోర్ ఓట్ బ్యాంక్ అనాథగా మారింది. ఈ శూన్యాన్ని భర్తీ చేసి, ఆ ఓట్లను కాంగ్రెస్ ఖాతాలోకి మళ్లించడమే రేవంత్ అసలు లక్ష్యం.సాధారణంగా తెలుగుదేశం సానుభూతిపరులు మొదటి నుంచీ కాంగ్రెస్ వ్యతిరేక భావజాలంతో పెరిగిన వారు. ఎన్టీఆర్ పెట్టిన కాంగ్రెస్ వ్యతిరేక పునాదులే వారి రాజకీయ సిద్ధాంతం. మరి అలాంటి వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలంటే, ఆ పార్టీలో తమకు నచ్చిన వ్యక్తి ఉండాలి. రేవంత్ రెడ్డి సరిగ్గా ఆ పల్స్‌ను పట్టుకున్నారు. తాను కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ, తన రాజకీయ మూలాలు ఎన్టీఆర్ సిద్ధాంతాల్లోనే ఉన్నాయని, ఇప్పటికీ చంద్రబాబు పట్ల తనకు గౌరవం ఉందని పరోక్షంగా సంకేతాలిస్తున్నారు. చంద్రబాబును ఆయన ఎప్పుడూ వ్యక్తిగతంగా విమర్శించకపోవడం వెనుక ఉన్న అసలు కారణం ఇదే.తెలంగాణలో టీడీపీ క్యాడర్ ఇప్పటికీ రేవంత్ రెడ్డిని మనవాడే అని భావిస్తుంది. ఇప్పుడు మైత్రివనం వంటి అత్యంత రద్దీ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, అటు సెటిలర్లను, ఇటు టీడీపీ అభిమానులను రేవంత్ తన వైపు తిప్పుకున్నారు. మా పార్టీ నాయకుడు కాకపోయినా, మా దైవానికి గౌరవం ఇచ్చారు అనే భావనను టీడీపీ శ్రేణుల్లో కలిగించడంలో రేవంత్ నూటికి నూరు శాతం విజయం సాధించారు. ఎన్టీఆర్‌ను తెలుగు జాతి గర్వకారణం గా కీర్తిస్తూ, ఇటు తెలంగాణ వాదులను ఇబ్బంది పెట్టకుండానే అటు సెటిలర్ల మనసు గెలుచుకుంటున్నారు. దీనివల్ల గ్రేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వాడే సెంటిమెంట్ కార్డు ఇకపై పనిచేయదు. పైగా, ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ ఎక్కడ అని రేవంత్ ప్రశ్నించడం ద్వారా బీఆర్ఎస్ అధినేతను డిఫెన్స్‌లో పడేశారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు రేవంత్ రెడ్డికి అగ్నిపరీక్ష లాంటివి. నగరంలో కాంగ్రెస్ బలపడాలంటే టీడీపీ సానుభూతిపరుల మద్దతు అనివార్యం. అందుకే, ఆయన వ్యూహాత్మకంగా తన ప్రసంగాల్లో ఇందిరా గాంధీతో పాటు ఎన్టీఆర్ పేరును కూడా సమానంగా వాడుతున్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే.. ఈనాటి ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పడం ద్వారా రెండు పార్టీల సిద్ధాంతాలను ఒకే తాటిపైకి తెచ్చారు. ఇది రాజకీయంగా రేవంత్ రెడ్డికి అడ్వాంటేజ్ ఇచ్చే అంశం. రాజకీయాల్లో ఏదీ యాదృచ్ఛికం కాదు. రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం వెనుక ఉన్నది కేవలం అభిమానం మాత్రమే కాదు, పక్కాగా లెక్కగట్టిన పొలిటికల్ అరిథ్మెటిక్ . టీడీపీ ఓట్లను కాంగ్రెస్ వైపు తిప్పుకుంటే, గ్రేటర్ హైదరాబాద్‌లో తిరుగులేని శక్తిగా ఎదగవచ్చని ఆయన భావిస్తున్నారు. మరి రేవంత్ వేసిన ఈ విగ్రహ రాజకీయం ఓట్ల రూపంలో ఎంతవరకు మారుతుందో రాబోయే ఎన్నికలు తేల్చనున్నాయి

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి :మంత్రి దామోదర





అట్టహాసంగా 05 ఇందిరమ్మ ఇళ్ల పారంభోత్సవాలు సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు ప్రజా జ్యోతి రేగోడు (జూన్ 1 2026):పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 12 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ , 10 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ మహిళా సమైక్య భవనం ప్రారంభోత్సవం రేగోడు మండలం గాజవాడ గ్రామంలో విస్తృతంగా పర్యటించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ రేగోడు మండలం గజవాడగ్రామంలో ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇండ్ల లిలబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన మంత్రి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహ ప్రవేశాల మహోత్సవం మెదక్ జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేసిన నేపథ్యంలో, . ప్రభుత్వ తోడ్పాటుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే గృహ ప్రవేశాలు చేయించారు. ఇందులో భాగంగానే రేగోడు మండలం గజవాడ గ్రామంలో పర్యటించిన మంత్రివర్యులకు గజవాడ గ్రామ ప్రజలు అశేష జనవాహిని లో భాజా భజంత్రీలతో బాణాసంచా కాల్చి గ్రామ ప్రజలున మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. ముందుగా మంత్రి ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన అనంతరం మహిళా సమాఖ్య సంఘం భవనాన్ని ప్రారంభించారు.మండలం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాల్లో భాగంగా 05 ఇండ్ల లబ్ధిదారుచే తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, సర్పంచ్ సరోజిని కిషన్ , ఇందిరమ్మ గృహాలను ప్రారంభించి గృహ ప్రవేశం చేయించారు. లబ్ధిదారులు సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రంగురంగుల పూలతో, మామిడి తోరణాలతో, అందమైన రంగవల్లులతో ఇందిరమ్మ ఇళ్లను చూడచక్కని రీతిలో లబ్ధిదారులు ముస్తాబు చేసుకుని తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అత్యంత చేరువ చేయడంలో ముందు చూపుతో వ్యవహరిస్తుందన్నారు. పేదవాడికి సొంత ఇంటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో ఇందిరమ్మ గృవాల నిర్మించి వాటిని ప్రారంభించి పేదవారికి అందిస్తుందని తెలిపారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో 12 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ , 10 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ మహిళా సమైక్య భవనం ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోనూ ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను ప్రజాప్రతినిధులు, ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ ఈ నరసింహులు, ఎమ్మార్వో దత్త రెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొన్నే విజయ భాస్కర్, రాజేందర్ పాటిల్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు పీర్య నాయక్, మండల కో ఆప్షన్ చోటు మియా, ఏపీఎం సాయిలు వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సత్తా చాటీ రెండు చదరంగం లో ప్రపంచ రికార్డులు





1 20 టేబుల్స్ చెస్ 8 నిమిషాల సమయంలో పూర్తి,,,,, రామాయంపేట పట్టణానికి చెందిన అశ్విని గౌడ్ ప్రపంచ రికార్డులు,,,,, ప్రజా జ్యోతి రామాయంపేట జూన్ 1 రామాయంపేట పట్ట ణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రాష్ట్ర పీసీసీ అధి కార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్ మనవరాలు అశ్విక గౌడ్ (3) వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లండన్, ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్ ఆఫ్ ఎక్సలెన్సీ రెండు ప్రపంచ రికార్డులను చెస్ పోటీల్లో సాధించింది. 120 టేబుల్స్ చెస్ 8 నిమిషాల 56 సెకండ్ల వ్యవధిలో పూర్తి చేసింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా అందుకుంది. అలాగే మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి చిన్నారిని అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జగదీష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.